

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 146 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 23, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పతనావస్థలో.. ప్రజాజీవనం

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

భారతదేశంలో పేద ప్రజలకు జీవించే హక్కు లేకుండా పోతుందని డాక్టర్ బరిగెల శివ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. న్యాయస్థానాల పుణ్యమాని భారతదేశం ఇంకాస్త బ్రతికి ఉందని గుర్తుకు చేశారు. 80 శాతం పేద ప్రజలతో నిండుకొనిన భారతదేశన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచాల్సిన కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను మనుషుల కింద పరిగణించడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం భారతదేశంలో మతాల

- మిగతా 5లో..



- ప్రభుత్వాల కుట్రలకు లెక్కలేదు ప్రజల ప్రాణాలకు రక్షణలేదు
- దేశాన్ని పట్టిపీడిస్తున్న పెనుభూతం మతోన్మాదం
- ప్రజల ప్రాణాల్ని రక్షించాల్సిన వాళ్ళు ప్రాణాలు తీస్తున్నారు
- ప్రశ్నిస్తే ప్రాణాలు తీయడంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్
- మసీదులను కూల్చడం.. చర్చీలను పాతరేయడం బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి
- దేశముఖచిత్రానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మాటలో నిజాయితీ లేదు చక్కని పాలనకు అవకాశం లేదు
- ప్రపంచ దేశాలు చీదరించే స్థాయికి దిగజారిపోతున్న భారత దేశ రక్షణ సేవలు
- మణిపూర్ రాష్ట్రాన్ని మట్టి కరిపించారు
- లక్షల మంది "ప్రాణాలను" పొట్టన పెట్టుకుంటున్నారు

డాక్టర్ బరిగెల శివ



## హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

అణుదాడి మృతులకు నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని

(మిగతా 2వ పేజీలో..)

## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.



## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే

ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి

కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి



2

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

కాల్పుల్లో 27 మంది పర్యాటకలు మృతి

మరో 20 మంది పరిస్థితి విషమం




7

## అప్పుల దేశం ఆదర్శం. అప్పుల దేశం గొప్పలు..

ప్రత్యేక కథనంలో..



## ఎపి సీఎం చంద్రబాబును కలిసిన ఎంఆర్పిఎస్ అధినేత మందకృష్ణ మాదిగ

**న్యూఢిల్లీ (జై భీమ్ న్యూస్)**

న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార నివాసంలో ఎస్సీ వర్గీకరణ రూపశిల్పి,ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎంఆర్పిఎస్ ఎంఆర్పిఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గౌరవ పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకు వచ్చిన సందర్భంగా చంద్రబాబు నాయుడుకి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం





మొదటి పేజీ తరువాయి..

కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు–బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు–గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ–, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

# ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

**భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే**
**ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి**
**కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ– తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.



# కేసులపై బాబు విచారణ చేయించుకోవాలి

**వైజాగ్ భూ పందేరాలపై విచారణ జరగాలి**
**అమరావతి దోపిడీపై ప్రధాని నిలదీయాలి**
**మాజీమంత్రిఆర్‌కె రోజా డిమాండ్**

**అమరావతి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

పారదర్శకత,నీతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు తన కేసులపై విచారణ ముందు చేయించుకోవాలని, కుంటి సాకులతో కేసుల నుంచి బయటకు వచ్చారంటూ వైసీపీ నేత ఆర్కే రోజా విమర్శించారు. నాలుగో సారి సీఎంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చంద్రబాబు ఇల్లు కట్టుకోలేదు అని మాజీమంత్రి ఆర్కే రోజా అన్నారు. ఇప్పుడు ఏదో మొదలు పెట్టారు.. మాట్లాడితే జగన్ బెంగుళూరు వెళ్తున్నారు అంటున్నారు.. గతంలో మీరు ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించింది. శుక్రవారం అయితే హైదరాబాద్ కి వెళ్లి పోతున్నారు.. మీరు హైదరాబాద్ లో ఉండటం వల్లే వరదలకు విజయవాడ మునిగి పోయింది.. అధికారంలో ఉన్న మీరు హైదరాబాద్ లో తిరుగుతున్నారని జనాలు నవ్వుకుంటున్నారు.. ఇక, అమరావతిని దోచుకోవాలని అనుకున్న చంద్రబాబుపై ప్రధాని మోడీ విచారణ చేయించాలని ఆర్కే రోజా డిమాండ్ చేసారు. ప్రధాని తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలన్నారు. అయితే, వైజాగ్ ను రాజధాని చేయాలని జగన్ కలలు కన్నారు.. పరిపాలన రాజధాని చేస్తే వైసీపీ వల్ల అరాచకాలు చేస్తారని భయ పెట్టారు.. వైజాగ్ లో 60 రోజుల ముందు పుట్టిన ఉర్సా కంపెనీకి మూడు వేల కోట్ల భూములు దారాదత్తం చేశారు.. దావోస్ లో వీళ్లకు ఒక్క ఎంఓయూ కూడా కాలేదు.. హైదరాబాద్ లో వీళ్ళు ఇచ్చిన కంపెనీకి బోర్డులు, అడ్రస్ లు కూడా లేవు.. టీడీపీకి చెందిన ఓ ఎంపీ స్నేహితుడి కంపెనీకి ఎకరాలకు ఎకరాల భూములు కట్టబెడుతున్నారంటూ ఆరోపణలు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఇబ్బందులపై వైసీపీ అండగా నిలబడుతుంది అని మాజీ మంత్రి రోజా తెలిపింది. అలాగే, హిందువులు పూజించే గోమాతలు మృతి చెందుతున్నప్పటికీ చంద్రబాబు ఒప్పుకోవటం లేదు అని వైసీపీ నేత రోజా అన్నారు. ఇప్పటికే రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు.. ఈ ఏడాదిలో తిరుమలలో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రజలు గమనించాలి.. చెప్పులు వేసుకుని గుళ్ళకు వస్తున్నారు.. తిరుమలలో ఏం జరుగుతుందో కూడా చూడాలని సూచించింది. శ్రీకూర్మంలో అన్నీ తాబేళ్లు చనిపోతున్నా పట్టించుకోవటం లేదు.. ప్రజలకు మంచి చేయటానికి వీళ్లకు –టైం లేదు.. ఇక, సనాతన ధర్మాన్ని కాపాడుతానన్న పవన్ ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించింది. బీజేపీ వాళ్ళు ఇన్ని అపచారాలు జరుగుతుంటే ఎందుకు సరిదిద్దటం లేదు.. కూటమిలో ఉంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను కూడా సమర్థిస్తారా అని ఆర్కే రోజా అడిగింది. కాగా, మద్యం ప్రభుత్వం అమ్మితే స్కామా.. ప్రైవేట్ వాళ్ళు అమ్మితే స్కామా అని మాజీ మంత్రి రోజా ప్రశ్నించింది. ఎంపీ మిథున్ రెడ్డి పార్లమెంట్ లో వీళ్ళ కుట్రలపై మాట్లాడుతున్నారు కాబట్టే కేసులు పెట్టారని పేర్కొనింది. ఆయనపై ఏ ప్రాతిపదికన విచారణ చేస్తున్నారో అర్థం కావటం లేదు.. జగన్ స్కీములు మాత్రమే చేశారు.. జగన్ బటన్లు నొక్కితే అవినీతి జరిగే అవకాశం లేదని చెప్పుకొచ్చింది. అయితే, చంద్రబాబు ప్రస్తుతం దోచుకునే పనులు చేస్తున్నారు.. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెట్టారు.. వీటి వల్ల మద్యం మత్తులో దాడులు కూడా పెరిగాయి.. ఆడవాళ్ళు బయటకు తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇవాళ వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు చంద్రబాబు.. పవన్, చంద్రబాబుకు ఎప్పుడు అవసరం వస్తే అప్పుడే బయటకు వస్తారు.. పవన్ ప్రజా నాయకుడు కాదు.. చంద్రబాబు కోసం ఉన్న నాయకుడు అంటూ మండిపడింది.

# గిరిజనుల కోసం స్పెషల్ డిఎస్సీ

**సిపిఎం నేత శ్రీనివాస రావు డిమాండ్**

**అమరావతి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

జిఓ నెంబరు 3పై ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గిరిజన స్పెషల్ డిఎస్‌సికి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సి పూర్తయ్యాక జిఓ నెంబరు 3పై ఆలోచిస్తామని మంత్రి సంధ్యారాణి చెప్పడం ఆదివాసీ యువతను నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. 30వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే మెగా డిఎస్‌సి పేరుతో 16,344 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఇందులో మన్యం అల్లూరి రెండు జిల్లాల్లో 889 పోస్టులు ఉంటే గిరిజనులకు దక్కేవి కేవలం 45 పోస్టులేనని పేర్కొన్నారు. 1/70 చట్టం పరిధిలో నోటిఫై ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉద్యోగాల్లో 100 శాతం గిరిజనులకే ఇవ్వాలని, దానికోసమే గతంలో జిఓ నెంబరు 3 అమలు చేశారని తెలిపారు. దానిని కోర్టు రద్దు చేశాక, ఐదేళ్ల నుండి ఆందోళనలు చేస్తున్నా ఇప్పటికీ పునరుద్ధరించలేదని, ఎన్నికల్లో చంద్రబాబు చేసిన వాగ్దానానికి అతీగతి లేదని తెలిపారు. ఇప్పటి–కై–నా ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, మెగా డిఎస్‌సికి ముందే ఎస్‌సి వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లు–గానే జిఓ నెంబరు 3పైనా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. గిరిజన యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆదివాసీ యువత, ఉపాధి అభివృద్ధిపై ఏ మాత్రమూ చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని డిమాండు చేశారు. మెగా డిఎస్‌సికి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లో అభ్యర్థుల అభ్యర్థన మేరకు వయో పరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. గతంలో అనేకసార్లు నిరుద్యోగులు ఆందోళనలూ చేశారని, టిడిపి కూడా వీటిని బలపర్చిందని తెలిపారు. వాటిని పరిగణనలోకి తీసుకుని వయో పరిమితి సడలించాలని కోరారు. బిపిఈడి చదివి మెమోలెఉ రాని వారికి కూడా గతంలో మాదిరి అవకాశం కల్పించాలని, లైబ్రేరియన్ పోస్టులను కూడా డిఎిఓస్‌సిలో కలిపి లేదా ప్రత్యేక నోటిఫికేషనైనా వెంటనే విడుదల చేయాలని కోరారు. సిలబస్ విస్తృత దృష్ట్యా పరీక్ష 45 రోజులకు కాకుండా 90 రోజులు సమయం ఇవ్వాలని, డిగ్రీలో అభ్యర్థులకు కనీస మార్కులు ఓసిలకు 50 శాతం, బిసి ఎస్‌సి, ఎస్‌టిలకు 45 శాతం ఉండాలన్న నూతన నిబంధనల తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల విజ్ఞప్తులపై పరిశీలన చేసి డిఎస్‌సి ప్రక్రియ పూర్తి చేయాలని శ్రీనివాసరావు కోరారు.

# వరుస కేసుల్లో అరెస్టులు

**రాజ్‌కసిరెడ్డి అరెస్ట్‌తో లిక్కర్ లాబీలో భయాలు**
**పోలీసు అధికారుల అరెస్ట్‌తో వైకాపాలో గుబులు**

**అమరావతి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

లిక్కర్ కేసులో రాజ్‌కసిరెడ్డిని సిట్ విచారించింది. ఆయన నుంచి పలు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. మద్యం మూలాలు తాకుతుండటంతో జగన్ పార్టీలోని కొంతమంది నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే రెడ్‌బుక్ రాజ్యంగం నడిపిస్తున్నారని వైకాపా నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్టయి, ప్రస్తుతం సిట్ విచారణలో ఆయన ఉన్నారు. కసిరెడ్డి రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు తయారు చేస్తున్నారు. అలాగే హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్‌ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ముంబై నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్ కేసులో ఆంజనేయులను ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. 2024 ఫిబ్రవరి రెండో తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన ఈ కేసులో జత్వానిపై గతంలో ఫిర్యాదు చేసిన కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణాటాటా, డీసీపీ విశాల్ గున్ని, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్‌ఆర్ ఆంజనేయులపై ఏపీ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పీఎస్‌ఆర్ ఆంజనేయులపై రిమాండ్ రిపోర్ట్‌ను సీఐడీ అధికారులు తయారు చేస్తున్నారు. ఈ కేసులో కీలకంగా డీసీపీ విశాల్ గున్ని స్టేట్‌మెంట్ మారింది. తనను అప్పటి ఇంటెలిజెన్స్ బాస్ ఆంజనేయులు పిలిస్తేనే సీఎంఓకు వెళ్లానని విశాల్ గున్ని చెప్పారు. తనకు ఫ్లైట్ టిక్కెట్లు కూడా ఆ రోజు సీపీ కార్యాలయంల్లో కొన్నారని విశాల్ గున్ని వివరించారు. ఈ కేసులో కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు ఏపీ హైకోర్ట్ ముందస్తు బెయిల్ ఇచ్చింది. ముందస్తు బెయిల్‌కు కూడా పీఎస్‌ఆర్ ఆంజనేయులు పిటీషన్ వేయలేదు. మాజీ ఎంపీ రఘురామపై టార్చర్ కేసులో కూడా ఆంజనేయులు నిందితుడిగా ఉన్నారు. గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్ కూడా నిందితుడిగా తేల్చారు. ఈ కేసులో కూడా సునీల్, ఆంజనేయులు ముందస్తు బెయిల్ తీసుకోలేదు. జత్వాని కేసులో అరెస్ట్ తర్వాత ఆంజనేయులను రిమాండ్‌కు పంపితే రఘురామ కేసులో పీటీ వారెంట్ వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

**శక్తిదూబె ఫస్ట్ ర్యాక్సాధించిన శక్తి దూబె**
**పలుర్యాంకులతో ఎన్నికైన తెలుగుతేజాలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

# ఎమ్మెల్సీ ఎన్నికతో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రకటించారు. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ప్రధానంగా జిహెచ్ఎంసి వైపు వచ్చే రహదారుల్లో ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ డైవర్ట్ చేశారు.

# సంపాదకీయం

## ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు !



రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రాచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు– జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఏపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు– ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.

# విశాఖ చుట్టూ భూములపై కన్ను

### అధికార పార్టీ నేతలే అసలు గద్దలు

**విశాఖపట్టణం,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

వైకాపాను అదేపనిగా నిగ్గదీసి, విమర్శించిన అధికార కూటమి ఇప్పుడు విశాఖను అప్పనంగా మింగాలని చూస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు, ఐటి బూచి చూపి చుట్టుపక్కల భూములను కాజేయాలని అధికార టిడిపి నేతలు చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ జిల్లాలో 'ల్యాండ్ పూలింగ్' పక్రియ మళ్లీ మొదలైంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనందపురం మండలం రామవరం, గంగసాని అగ్రహారంలలో రూ.వేల కోట్ల విలువైన 245 ఎకరాలను కాజేసేందుకు టిడిపి కీలక ప్రజాప్రతినిధి స్కెచ్ సిద్ధం చేశారు. ఈ భూములను తన అనుయాయులైన పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఆర్థిక లబ్ధి పొందాలని చూస్తున్నారు. తన వ్యూహం పక్కాగా పారేందుకు విశాఖ అర్బన్ మెట్రోపొలిటన్ రీజియన్ అథారిటీ వీఎంఆర్‌డిఎని తెరపైకి తెచ్చి నేరుగా రంగంలోకి దిగారు. 2014–2019 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అమరావతిపై అధిక కేంద్రీకరణ చేయడంతో ఈ పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పక్రియ ముందుకు సాగలేదు. నేడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసమీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన కీలక ప్రజాప్రతినిధి గతంలో ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించిన రైతులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు. వీఎంఆర్‌డిఎ అధికారులూ వచ్చారని, గతంలో చెప్పిన విధంగా ఎ÷–లాట్లు– ఇస్తామని చెబుతున్నారని రైతులు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పక్రియ ప్రారంభించింది. 2016 అక్టోబర్ 14న జిఒ నంబర్ 290ని తీసుకొచ్చింది. భూములను ప్లాట్లుగా మార్చి రైతులకు ఎకరాకు 900 గజాలు



వీఎంఆర్‌డిఎ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించింది. అనందపుర మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే 1, 2 నెంబరులో 135 ఎకరాలు, రామవరం సర్వే నెంబరు 121లో 110 ఎకరాలు చొప్పున సమీకరించేందుకు సిద్ధమైంది. ఈ భూములు 170 మంది రైతుల సాగులో ఉన్నాయి. శొంత్యాం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో, కనమాం–గోరంట మధ్య రోడ్డుకు అనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోట్ల రూపాయల్లో ఉంది. అప్పట్లో రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేసి ఈ భూములకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ కొందరి రైతులకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. జీడి, మామిడి తోటలు ఉన్న ఈ భూములను చదును చేసినా ప్లాట్లు వేసే పక్రియ ప్రారంభం కాలేదు. అప్పట్లో భూసమీకరణకు అంగీకరించినందున మరో ఆరు నెలల్లో రైతులకు ఎకరాకు 900 గజాల చొప్పున ఎ÷–లాట్లు– ఇస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా వీఎంఆర్‌డిఎ చర్యలు తీసుకుంటు–ందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెబుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి తరహాలో ఇక్కడికి ఐటి కంపెనీలు రాబోతున్నాయని ఊదరగొడుతున్నారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ లే అవుట్, మిథిలాపురి కాలనీ లే అవుట్లు– రూపుదిద్దుకున్నాయని, ఇదే తరహాలో గంగసాని అగ్రహారం, రామవరం అభివృద్ధి చెందనున్నాయని ఈ నెల పదిన ఈ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్‌విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్ గోపాల్ రైతులకు చెప్పుకొచ్చారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకోనున్న భూముల్లో ఎమ్మెల్యే గంటా భూమి పూజ చేశారు. దీనిలో వీఎంఆర్‌డి అధికారులు కూడా పాల్గొన్నారు. మొత్తానికి మళ్లీ భూముల కాజేతకు రంగం సిద్దం అయ్యిందన్న ప్రచారం సాగుతోంది.

# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

### జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం

**హైదరాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి చవ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18–19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను



నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫీల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷–లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# అమీర్ డ్రీమ్ ప్రాజెక్ట్..మహాభారతం

### త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు

**ముంబై,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు–న్నట్లు– వెల్లడించారు. రామాయణ,మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అఇతే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు. ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమీర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు.ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు– భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలను కుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్‌తో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటు–న్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ అరెస్ట్

**అమరావతి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**



ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆంజనేయులు పనిచేశారు. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. ముంబై నటి జత్వాని కేసులో ఆంజనేయులు నింది తుడిగా ఉన్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ కేసులో కూడా ఆంజనేయులు నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. నేటి వరకు బెయిల్‌కు కూడా ఆంజనేయులు న్యాయస్థానంలో పిటీషన్ వేయలేదు. ఆంజనేయులను విజయవాడకు ఏపీ పోలీసులు తీసుకురానున్నారు. జగన్ ప్రభుత్వంలో నటి జత్వానీపై వైసీపీ నేత విద్యాసాగర్ ఆమెను తీవ్ర వేధింపులకు గురిచేశాడు. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముంబై వెళ్లి జత్వానీతో సహా ఆమె కుటుంబాన్ని అరెస్ట్ చేసిన సంఘటన ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది. ఓ ప్రముఖ వ్యాపారవేత్తపై జత్వాని కేసు వేయడంతోనే పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసును వాపస్ తీసుకోవాలని జత్వానీపై తీవ్ర ఒత్తిడీకి గురిచేశారు. ఈ విషయంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, సీపీ కాంతిరాణాటాటా, విశాల్ గున్నిల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కేసును సీరియస్‌గా విచారణ చేపట్టింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మోడీ ప్రభుత్వ అమెరికన్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్యవాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ భారత దేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు విమర్శించారు. మంగళవారం రోజున రష్యా సోషలిస్టు విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి, సిపిఐ ఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖిలా వరంగల్, పడమర కోటలో న్యూ డెమొక్రసీ నాయకులు కామ్రేడ్ బండి కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా న్యూ డెమొక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురంకార ట్రంప్ చెలగాటమాడుతుంటే ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు అలాగే మధ్యభాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పిడిఎస్ యు రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తీగల జీవన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజనులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరిచేస్తుందని ఆయన విమర్శించారు. ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిందని ఆయన తెలియజేశారు. పి డి ఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రష్యా సోషలిస్టు నిర్మాత కామ్రేడ్ లెనిన్ చేసిన పోరాటాలను విజయాలను అధ్యయనం చేయాలని మనదేశంలో కూడా నూతన ప్రజా స్వామిక విజయవంతం కోసం జరుగు పోరాటాలలో విద్యార్థులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు భైరబోయిన ఐలయ్య పి వై ఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు పిడిఎస్యు జిల్లా నాయకులు రాజేష్ ఐఎఫ్టియు నాయకులు గద్దల ప్రభాకర్ ఎండి ఖాన్, పాలకుర్తి సత్యనారాయణ ఇనుముల కృష్ణ సుద్దాల వీరన్న లతోపాటు బండి రవి మన్నే కరుణాకర్ అయితే యాకయ్య రాతి పెల్లి కృష్ణ ఎండి అక్బర్ పుప్పాల రవి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.




## హెలికాప్టర్ ఎగరడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసిన పదేళ్ల బాలుడి




**సంగారెడ్డి జిల్లా జై భీమ్ న్యూస్**

అమ్మమ్మ ఊరిలో నిర్వ హించే జాతరలో ఓ పదేళ్ల బాలుడికి తన తాత కొనిచ్చిన హెలికాప్టర్ పనిచేయకపోవడంతో, దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలంటూ ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాడు. తల్లిదండ్రులతో కలిసి కర్ణాటకలోని బర్మా నాగన్‌పల్లిలో ఉంటున్న వీరారెడ్డి (10) సిద్దేశ్వర జాతర ఉత్సవాల కోసం నాలుగు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా కంగ్టిలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. జాతరలో ఓ వ్యాపారి వద్ద రూ. మూడు వందలకు బొమ్మ హెలికాప్టర్‌ను కొనుగోలు చేశాడు. దాన్ని ఇంటికి తీసుకొని వెళ్లాక అది పని చేయ లేదు.దీంతో ఆ బాలుడు దాన్ని తీసుకెళ్లి వ్యాపారికి పనిచేయడం లేదని చెప్పడంతో మొదలు తీసుకున్న దాన్ని మార్చి వేరేది ఇచ్చాడు. ఇంటికి వెళ్లాక అది కూడా పని చేయలేదు. ఇలా పలుమార్లు మార్చిన ప్పటికీ నాలుగోసారి మళ్లీ వచ్చిన బాలుడిపై వ్యాపారి ఆగ్రహం వ్యక్తం చేయడంతో వీరారెడ్డి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. తనను మోసం చేసిన వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న బాలుడి తాత పోలీసులతో మాట్లాడారు. తన మనవ డు ఇంతకు ముందు తన తోపాటు పోలీసస్టేషన్‌కు వచ్చాడని, అదే ధైర్యంతో బొమ్మ హెలికాప్టర్ ఎగరడం లేదని చెప్పేందుకు వచ్చి ఉంటాడని తెలిపారు. దీంతో పోలీసులు బాలుడి ని సముదాయించి పంపిం చారు. పదేళ్ల బాలుడు వ్యాపారిపై పోలీసులకు పిర్యాదు చేసేందుకు వెళ్లడం పట్ల అతని ధైర్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**మంత్రి కొండా సురేఖ**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరత్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఎర్త్ డే - స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమై గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధనాలు, గ్రీన్‌హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే, సౌర-పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాని ఆమె పిలుపునిచ్చారు.

## సమాజ వికాసానికి సామాజిక పరిశోధనలే మూలం

**ప్రభుత్వపాలన రిటైర్డ్ ప్రొఫెసర్ పింగళి నరసింహా రావు**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండవ రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్. పింగళి నరసింహారావు మాట్లాడుతూ సమాజ వికాసానికి సామాజిక శాస్త్ర పరిశోధనలే కీలకం అని తెలియజేస్తూ సామాజిక సమస్యలు అయినా మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా యువతపై ప్రభావం, జీవన సమతుల్యం, మానసిక ఆందోళన, వ్యవస్థ మనస్తత్వ శాస్త్రం మొదలగు సామాజిక అంశాలపై లోతైన పరిశోధన చేసి పరిశోధకులు వాటికి సరైన సానుకూల పరిష్కారం మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. గజ్జల రామేశ్వరం మాట్లాడుతూ పరిశోధనలో పరిశోధకులు టాపిక్ సెలక్షన్ చాలా ముఖ్యమని తమ పరిశోధనల ద్వారా సత్యాన్వేషణ, సమస్యలపై సానుకూల పరిష్కార మార్గాలను కనుగొని సమాజ ఉన్నతికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఓడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## తస్మాత్ జాగ్రత్త అంటున్నా మట్టేవాడ పోలీస్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




నగరంలో కొంతమంది నకిలీ బంగార మూటలు తిరుగుతున్నాయని సమాచారం మేరకు మటువాడ ఇన్స్పెక్టర్ గోపి వారి యొక్క విన్నపం నగరంలో ఉన్న బంగారు షాపులు మరియు ఇతర వ్యాపారస్తులు నకిలీ బంగారం వారు షాప్ వద్దకు వచ్చి తమరితో పరిచయం ఏర్పాటు చేసుకొని మాకు బంగారం దొరికిందని మిమ్మల్ని మాయమాటల్లో పెట్టి మీ వద్ద పెద్ద నగదును కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, నగర ప్రజలు ఇట్లాంటి ఎవరైనా వ్యక్తులు వచ్చి మా దగ్గర బంగారం ఉంది అని మేము అమ్ముతామని చెప్పడం ఎవరైనా మీ దగ్గరికి వస్తే వెంటనే మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి 8712685117, క్రైమ్ ఆఫీసర్స్ హరికాంత్ 9866096386, ఆలీ 9177201592 తెలియజేయాలన్నారు.

## ఉన్నత విద్యాభివృద్ధిలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పాత్ర కీలకమైనది

**ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోవాలి**
**మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కృషిలో ఏళ్ల తరబడి యూనివర్స్ లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అధ్యాపకుల పాత్ర చాలా కీలకమైనదని, వారి న్యాయమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి తన హామీని నిలబెట్టుకోవాల్సిందేనని మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రో. సీతారాం నాయక్ గారు అన్నారు. మంగళవారం కేయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన సమ్మె 4వ రోజుకు చేరిన సందర్భంగా ఆయన తన మద్దతును సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. ఉన్నత విద్యలు అనేక సంవత్సరాలుగా విద్యార్హత గల గలిగిన కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ రిక్రూట్మెంట్ లేకపోవడం మూలంగా కాంట్రాక్టు వ్యవస్థలోనే మిగిలిపోయారని తక్షణమే వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మాజీ అకుట్ జనరల్ సెక్రటరీ ప్రో.మామిడాల ఇస్తారి మాట్లాడుతూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో రెగ్యులరైజ్ చేస్తానని ప్రకటించింది కనుకనే యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అదే విషయం అడుగుతున్నారు తప్ప కొత్తది ఏమీ అడగట్లేదు అని వారి న్యాయమైన డిమాండ్ సమంజసమేనని అన్నారు. యూనివర్సిటీ లలో పాఠాలు బోధించే అధ్యాపకులంత నేడు రోడ్లమీదకి వచ్చే దుస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆలస్యం చేయకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.నేడు ఫార్మసీ విద్యార్థులు దీక్ష శిబిరం కు విచ్చేసి తమ సంఘీభావం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. సంకినేని వెంకన్న, డా. సతీష్, డా. శ్రీధర్ కుమార్ లొద్,డా. సాదు రాజేష్, డా. జూల సత్య, డా. నిరంజన్, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా. ఆరూరి సూర్యం, డా. సూర్య నారాయణ, డా. ఫిరోజ్, డా. నాగయ్య, డా. శ్రీనువాష్,డా. వెంకటేశ్వర్లు, సిద్ధార్థ, డా. వీణ,డా. శ్రీదేవి, డా. వినీత, డా. శ్రీలత,డా. కవిత, డా. స్వప్న, డా. రేఖ, డా. వీణ,డా. వాణిశ్రీ, డా. పరినఫాతిమా, డా. బ్లెస్సి ప్రియాంక, డా. సుజాత, డా. సునీత , డా. గడ్డం కృష్ణ, డా. బ్రహ్మం, డా. ప్రసాద్, డా. భాగ్య, డా.సుకన్య, డా. మధుకర్,డా. రాజు తదితరులు పాల్గొన్నారు



## వరంగల్ జిల్లాలోహజ్ యాత్రికులకు పూర్తి వ్యాక్సినేషన్

**డా బి సాంబశివరావు డిఎం అండ్ హెచ్ఓ**





**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ఐఎంఏ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతలో నేడు హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ ప్రారంభించడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ హజ్ యాత్రికుల అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వర్ ఘూజి సహకారంతో హజ్ యాత్రికులకు సంబంధించిన వ్యాక్సినేషన్ వేయడం జరిగినది. ఈ వ్యాక్సినేషన్ వేయడం వలన ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. పవిత్రమైన యాత్రలో పాల్గొని ఆరోగ్యవంతంగా తిరిగి రావలసిందిగా వారిని కోరారు. జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో జిల్లాలో వైద్యులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ జునైద్ ఖాన్, డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ రహేలా తన్వీర్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, విద్యాసాగర్, రవీందర్, నితిన్ రెడ్డి, సంజీవ్, వైద్య సిబ్బంది పాల్గొని, మొత్తము 55 మందికి పూర్తి వ్యాక్సినేషన్ చేశారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి నుండి వచ్చిన ఇద్దరికి ములుగుజిల్లా నుండి వచ్చిన ఇద్దరికి హజ్ యాత్రికులకు క్వార్డరి వాలెంట్ మేనిగోకకల్ మీనింజైటీస్ వ్యాక్సిన్ , సీజనల్ ఇన్ఫ్లుంజ వ్యాక్సిన్, బయో ఓరల్ పోలియో వ్యాక్సిన్ ముదు రకాల వ్యాక్సినేషన్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,హజ్ యాత్ర కమిటీ సిబ్బంది నుజారుద్దీన్, గులాం హుస్సేన్ ,అఫ్జల్ మోహినుద్దీన్, అఫ్జల్ మోహినుద్దీన్, అమిరుద్దీన్, సఫియోద్దీన్, కాజా షర్ఫుద్దీన్ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినదని తెలిపారు.

## జర్నలిస్టుల దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**జర్నలిస్టుల కోసమే ఈ డబుల్ బెడ్రూమ్స్ నిర్మాణం జరిగింది**
**ఇండ్లులేని పేద జర్నలిస్టులకు న్యాయం జరగాలి.**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్షను మంగళవారం మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులతో తొమ్మిది రోజులుగా జరిగిన దీక్షల సమీకరణలఅడిగి తెలుసు కున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పత్రికేయులతో వ్యక్తిగత సంబంధం ఉంది. ఆ అభిమానంతోనే జర్నలిస్టుల శిభిరాన్ని వ్యక్తిగత సందర్శించినట్లు తెలిపారు. దీక్షలు నిరసనలు శాంతియుతంగా చేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల న్యాయం కోసం తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పతనావస్థలో ప్రజాజీవనం

మొదటి పేజీ తరువాయి

ముసుగు రాజకీయాలు మినహా ఏం అభివృద్ధి జరుగుతుందో కేంద్ర ప్రభుత్వం స్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగతను పెంచుకుపోతూ యువత జీవితాలను చిందరవందర చేస్తున్నారన్నారు. కూలి పని చేసుకునే వాళ్లకు పని దొరకడం లేదని దానివల్ల పేద ప్రజల జీవన మనుగడ దినదినానికి దిగజారిపోతుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై కక్షలు పెంచుకొని అక్రమ కేసులు బనాయిస్తే రానున్న కాలంలో అంతకన్నా ఎక్కువ అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రధానంగా పేద ప్రజల జీవన విధానం దెబ్బ తినడానికి భారతదేశంలో జరుగుతున్న అక్రమ ఎన్నికల పద్ధతి నియమవలే కారణమన్నారు. దొడ్డిదారిన ఎన్నికల్లో గెలవడం ప్రజల్ని మోసగించడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందన్నారు. భారతదేశం అప్పులను చూస్తుంటే భయమేస్తుందన్నారు. దేశంలో ఏం అభివృద్ధి జరిగిందో ఎక్కడా కనిపించడం లేదన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశ పరిస్థితులను చూస్తూ నివ్వెర పోతున్నాయన్నారు. మసీదులను కూల్చడం చర్చులను పాతరేయడం ప్రస్తుత కాలంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి లాంటి విధివిధానాలన్నారు. అబద్దాల నాయకులలో కేంద్ర ప్రభుత్వ నాయకులు మొట్టమొదటి వరుసలో ఉంటారన్నారు. కరోనా లాక్ డౌన్ లో అదాని సంపద 750శాతం ఎలా పెరిగిందో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు తెలియజేయాలన్నారు అంబానీ సంపద 350 శాతం పెరగడానికి మోడీ, అమిత్ షా సహకారమే కాదా అన్నారు. మహిళలను వివస్త్రాలను చేసి, మానభంగం చేసి క్రూరంగా చంపే స్థితులకు దేశ పాలనను తీసుకురావడం అత్యంత దుర్మార్గమన్నారు. మణిపూర్ లాంటి ప్రాంతాన్ని మంటగలబడమే కాకుండా ప్రజల ప్రాణాలు తీస్తూ కేంద్ర ప్రభుత్వం సంబరపడుతుందన్నారు. అదే తరహా ఒరవడిని, గుజరాత్ ,ఉత్తరప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ ఛత్తీస్గడ్ మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, రాష్ట్రాలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో కొనసాగించి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించబడే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ముచ్చటగా మూడోసారి దొడ్డి దారిన అధికారంలోనికి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ఎలాగైనా నాశనం చేయాలని పన్నాగాలు పన్నుతుందన్నారు. పెట్రోల్ ధరలు పెంచుకుంటూ పోవడంలో బిజెపి గొప్పతనం బయటపడుతుందన్నారు. డీజిల్ రేట్లు పెంచుకుంటూ పోతూ ప్రభుత్వ గొప్పతనాన్ని చాటుకుంటుందన్నారు. గ్యాస్ నూనె రేట్లు పెంచుతూనే ఉందన్నారు. వంట నూనె రేట్లు పెంచుకుంటూ పోతుందన్నారు. నిత్యవసరాల రేట్లు ఆకాశం చేరే విధంగా పెంచి కూర్చొని తమాషాలు ఆడుతున్నారన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన గనులలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులు ఆర్థిక శాఖ మంత్రి అతివినయంతో కూడిన నిజాయితీని ప్రదర్శిస్తున్నారన్నారు. నిరుద్యోగాన్ని పెంచి పోషించి యువతను సర్వనాశనం చేస్తున్నారన్నారు. ఉద్యోగాలతో స్థిరపడాల్సిన దేశ యువత చేతిలో భజన బుర్రలు పెట్టి ప్రభుత్వ వ్యతిరేక శక్తులనుగా భావిస్తున్న జాతులపై రెచ్చగొడుతూ ప్రాణాలను తీయిస్తున్నారన్నారు. భారతదేశంలో ప్రస్తుతం చట్టం ,న్యాయం, ధర్మం, అన్ని కన్నులు మూసుకున్నాయని న్యాయమనే పదం నట్టేట మునిగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అమ్ముకోవడంలో మనోళ్లను మించిన ప్రముఖులు ఏ దేశంలో లేరన్నారు. రైళ్ళను అమ్ముకుంటూ రైల్వేస్టేషన్లో అమ్ముకుపోతున్నారన్నారు. ఎయిర్ పోర్టులను అమ్ముతూ షిప్ట్ పోర్టులను అమ్ముకుంటున్నారన్నారు. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వాళ్లకు జీతాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోయి ఎక్కువ శాతం పేద ప్రజలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. రైతు నల్ల చట్టాలను అమల్లోకి తెచ్చి లక్షల మంది రైతులను పొట్టన పెట్టుకున్నరన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి పేద ప్రజలకు పంచుతామని అప్పట్లో హామీ ఇచ్చిన ప్రధానమంత్రి మోడీ దేశ సంపదను దోచుకునే నల్ల కుబేరుల చేతుల్లో దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను పారిశ్రామికవేత్తలకు అప్పనంగా బహూకరించి రుణాలు ఎత్తివేయడం ఎంతటి గొప్పతనం దేశ ప్రజలు గర్వపడుతున్నారన్నారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ బడుగు బలహీన వర్గాలను దేనికి అక్కరకు రాకుండా చేసి జీవితాల మీద విరక్తి కలిగే విధంగా పరిపాలన చేస్తున్న ప్రపంచ స్థాయి నాయకుల్లో మోడీ ఒకరన్నారు. గుజరాత్ లో 40 వేల మంది ప్రస్తుతం కనిపించట్లేదని సోషల్ మీడియాలో భయంకరంగా చెక్కర్లు కొడుతుందన్నారు. దేశ యువత భవిష్యత్తుపై కన్నా ఫ్యాషన్ జీవితాలకు అలవాటు పడేలా చేసిన ప్రధాని మోడీ గంజాయి, కొకైన్, డ్రగ్స్, మద్యం, మాదకద్రవ్యా లాంటి మత్తుపదార్థాలను దేశవ్యాప్తంగా విచ్చలవిడి అమ్మకాలకు ప్రేరేపిస్తున్నారన్నారు. అధికారులను బానిసలకన్న హీనంగా చూస్తున్న కేంద్ర ప్రభుత్వ నాయకులు సామాన్య ప్రజలపై ఇంత కక్షకట్టడం ఎన్నడూ చూసి ఉండలేమన్నారు. బ్రిటిష్ పాలనలో కూడా భారతదేశ ప్రజలకు ఇన్ని కష్టాలు రాలేదన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం గొప్పతనాన్ని అభినందిస్తున్నారని మైకుల ముందు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వ పెద్దలు భారతదేశ చరిత్రను ప్రపంచ దేశాలు అత్యంత హీనంగా పరిగణిస్తున్నాయన సంగతిని పసిగట్టలేకపోతున్నారన్నారు. అమెరికా దేశ ఇంటలిజెంట్ చీఫ్ తులసి గబ్బర్డ్ భారతదేశ ఎన్నికల నియమావళిని తప్పుపడుతూ ప్రకటన చేయడం ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఎన్నికల విధానాలపై ఒక్కసారిగా అనుమానాలు పెరిగిపోయాయన్నారు. అల్లర్లను ప్రేరేపించడం, ప్రజల ప్రాణాలను తోడేయడం, మతాల మధ్య చిచ్చులు పెట్టడం, పిచ్చికుక్క లాంటి మనుషులను సామాన్య ప్రజల పైకి ఉసిగొల్పడం బిజెపి పాలిత ప్రాంత రాష్ట్రాల్లో విచ్చలవిడిగా జరుగుతుందన్నారు. 11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రాలను జీఎస్టీ పేరు మీద, పన్నుల పేరు మీద, వ్యాపారాల పేర్ల మీద దోచుకొనుడు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రజలు కోరుకుంటున్నది మహిళలకు రక్షణ, పేద ప్రజలకు బుక్కెడు బువ్వ, పేద ప్రజల ప్రాణాలకు రక్షణ, ఉండడానికి చిన్న గూడు, విద్య, వైద్యం ఆరోగ్యం లాంటిదేనని స్పష్టం చేశారు. మతవిద్వేషాలను రెచ్చగొట్టడమే కాకుండా పరిణితి చెందిన పరిజ్ఞానవంతులు కంటికి కనపడని విధంగా అణిచివేయబడుతూ ప్రపంచ మేధావులందరు ఒక్కొక్కరుగా క్రూరంగా చంపివేయబడుతున్నారన్నారు. నరహత్యను ప్రేరేపించడంలో బిజెపి లాంటి ప్రభుత్వం ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మాట వినని ప్రభుత్వాలను కూలదోయడం, బెదిరింపులకు పాల్పడడం మంత్రులపై ముఖ్యమంత్రిపై రాష్ట్ర మంత్రులపై ప్రత్యక్ష పరోక్ష బల ప్రయోగాన్ని ఉపయోగిస్తూ అధికార ప్రయోగంతో ఐటీ,ఈడీ దాడులు చేయిస్తూ నేరుగా కేసులు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని... ప్రజాస్వామ్య మూలాలను పూర్తిగా దెబ్బతీస్తూ భారత రాజ్యాంగ ఆనవాళ్లను ఒక్కొక్కటిగా నాశనం చేస్తున్నారన్నారు. క్రూర మృగాలు కూడా దట్టమైన అడవులలో జీవిస్తున్న కోయ, గొంద్రు లాంటి పేద ప్రజల ప్రాణాలపై కనికరం చూపిస్తున్నాయని పేర్కొంటూ భారతదేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం చాలా సులభంగా మేధావుల ప్రాణాలను ఆధారాలు ,ఆనవాళ్లు లేకుండా చంపిస్తుందన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమూహం పేద ప్రజల జీవన మనుగడ అభివృద్ధిపై ప్రత్యేకమైన చట్టాలను రూపొందించాలని వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధంగా కఠినమైన ఆంక్షలు విధించాలని వేడుకున్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది

**నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**

**వరంగల్ జిల్లా(చెన్నారావుపేట) జై భీమ్ న్యూస్**





వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాల రైతు వేదికల వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సులకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజల భూ సమస్యలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఆన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవ్వడమే కాకుండా భవిష్యత్తులో భూ సమస్యలు, భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ధరణి పేరుతో గతంలో గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహాసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహాసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారని. పెండింగ్ లో ఉన్న సాధాబైనామాలను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నామన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చామని, ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ... 1971లో గల ఆర్ ఓ ఆర్ చట్టంలోని సమస్యలు ప్రక్షాళన చేసేందుకు 2020 లో ధరణి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని కానీ, రూల్స్ తీసుకు రాకపోవడం వలన కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పరిధిలో ఉండేది కాదని, భూ రికార్డుల ఏదైనా మార్పులు చేయాల్సి వస్తే కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం భూభారతి చట్టంతోపాటు రూల్స్ ను కూడా తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. అనేక సమస్య పరిష్కార మార్గాలను చూపించడం లో ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూమి సర్వే మ్యాప్ తయారీ గతంలో లేదని, ప్రస్తుతం ఈ భూభారతిలో పట్టాదారు పాస్ పుస్తకంలో రైతుకు కలిగిన భూమి యొక్క మ్యాప్ కూడా పొందుపరచడం జరిగిందని, దీన్ని ప్రస్తుతము భూదార్ కార్డుగా పిలవబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలోనే విచారించాలనేది ఈ చట్టం లో అమలు అవుతుందని, 30 రోజులలో వారసత్వ భూమి మ్యుటేషన్ చేయనట్లయితే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని దానికి కారణం అధికారి అలసత్వంగా చూపబడుతుందని తద్వారా అధికారులు జవాబుదారీతనాన్ని అనుసరించేందుకుగా ఈ చట్టం తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, మండల ప్రత్యేక అధికారులు బాలకృష్ణ, సౌజన్య, తహసిల్దార్లు ఫణి కుమార్, కిరణ్, ఎంపీడీఓలు మండల అగ్రికల్చర్ అధికారులతో పాటు నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వేసవి వడగాలుల నియంత్రణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వేసవి వడగాలుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మర్కు సంబంధించి జిల్లా, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, పశువులు సంచరించే ముఖ్య కూడలలో నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఏప్రిల్ 28 నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్, డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరిక్షలు ఏప్రిల్ 28వ తేది నుంచి జరపటానికి మంగళవారం రోజున యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తిసుకునట్టు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 21వ తేది నుంచి జరుగవలసి ఉండగా కొన్ని కళాశాలలు పరిక్షా ఫీజులు, నామినల్ రోల్స్ పంపనందున పరిక్షలు వాయిదా వేసిన సంగతి తెలిసేందే. ప్రతి కాలేజీ తమ కళాశాల విద్యార్థుల పరీక్షా ఫీజులు, నామినల్ రోల్స్ పరిక్షల విభాగంలో ఏప్రిల్ 25 లోగా సమర్పించాలని, ఫీజులు, నామినల్ రోల్స్ సమర్పించిన కళాశాల విద్యార్థులకు మాత్రమే పరీక్షా నిర్వహిస్తామని తెలిపారు. సవరించిన పరిక్షా టైం టేబుల్ ఇతర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.inలో చూడవచ్చు అన్నారు.

## కేయులో మే 1వ తేది నుంచి మే 31వ తేది వరకు సమ్మర్ హాలిడేస్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏప్రిల్ 26వ తేది నుంచి ప్రారంభం కావలసిన కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ ప్రొఫెషనల్ అండ్ నాన్ ప్రొఫెషనల్ (రెగ్యులర్) నాల్గవ సెమిస్టర్ పరీక్షలను జూన్ 6వ తేదికి వాయిదా వేస్తూ నిర్ణయం తిసుకునట్టు రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేది నుంచి మే 31వ తేది వరకు సమ్మర్ హాలిడేస్ అని, ప్రయోగ పరిక్షలు ఏప్రిల్ 23 వ తేది నుంచి 30 వ తేది లోపుగా నిర్వహించాలని నిర్ణయం తిసుకునట్టు తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.inలో చూడవచ్చు అన్నారు.

## ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు 2025 మంగళవారం (ఏప్రిల్ 22) విడుదలయ్యాయి. నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను ఇంటర్ బోర్డు అధికారిక వెబ్ సైట్ లో కూడా చెక్ చేసుకోవచ్చు. తాజా ఫలితాల్లో ఎప్పటి మాదిరి గానే అమ్మాయిలు అదరగొట్టారు. టాప్ ర్యాంకులన్నీ అమ్మాయిలే కైవసం చేసుకున్నారు. అలాగే ఫలితాలను ఐవీఆర్ పోర్టల్ 9240205555 ఫోన్నంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురుకి జైలుశిక్ష జరిమాన

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**




గౌరవ వరంగల్ పోలీస్ కమీషనర్ సంప్రీత్ సింగ్ ఐపీస్, టి సత్యనారాయణ ఏసీపీ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(36) మంది వ్యక్తులను గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరచగా దరాంసాత్ యోగేశ్వర్ (29) తండ్రి బాలు చెన్నారావు పేట,వరంగల్, బైరి నర్సింహ(33) తండ్రి వీరయ్య హుస్నాబాద్, సిద్దిపేట, పాశం నాగార్జున (35) తండ్రి రవి, ఖిలా వరంగల్, పాలే మహేష్ (26) తండ్రి బాబు, మహారాష్ట్ర, బానోథ్ శ్రీను(34) తండ్రి బాలు, రంగశాయిపేట్, వరంగల్, వడ్డేపల్లి శ్రీనివాస్ (29) తండ్రి సత్తయ్య మంచెరియల్, మొహ్మద్ ఫయాజ్ (21) తండ్రి రియాజ్, ములుగులకు (2) జైలు శిక్షపడగా హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగత (29) మంది వ్యక్తులకు 41,500/- రూపాయల జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన (03) వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి 2,000/- రూపాయల జరిమానాను విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. రామకృష్ణ తెలిపారు

## ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చేస్తాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వారికి భరోసానిచ్చారు.

## హసన్ పర్తి గురుకుల పాఠశాలలో అభినందన్ 2025

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి గురుకుల పాఠశాలలో అభినందన్ 2025 కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్యతిథులుగా పదవి విరమణ పొందిన ఎంఈఓ రామకిషన్ రాజు, లెక్కల మాస్టారు రవీందర్, కిడ్స్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రభాకర్ ఆచార్యులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. అనంతరం ఆటలా పాటల పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులతో పాటు మెమొంటోలు అందజేశారు.

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి






### సామాన్య కార్మికుల పొట్టకొడుతున్న సంస్థలు
### విజయవాడలో ఆటోవాలాల భారీ నిరసన ప్రదర్శన

**విజయవాడ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలపటం పట్ల విజయవాడలో భారీ నిరసన తెలిపారు. మంగళవారం విజయవాడ బిఆర్టీఎస్ రోడ్ లో సిఐటియు అనుబంధ సంస్థ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ఆందోళన, ర్యాలీ చేపట్టారు. వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భాను నగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద సభ నిర్వహించారు. ఈ ఆందోళనలో సిఐటియు, యూనియన్ గౌరవాధ్యక్షులు డి. కాశీనాథ్, కార్యదర్శి కార్యదర్శి కే. దుర్గారావు తదితరులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఆటో కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ... ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా సంస్థలు యాప్ ల పేరుతో ఒకవైపున ప్రయాణికులను, మరోవైపున ఆటో కార్మికులను దోచుకుంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ రేట్లు-, ఇన్సూరెన్స్ ఇతర ఖర్చులు, భారీ పెనాల్టీలు పెరిగిపోయాయని, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బడా సంస్థలు పోటీ- పడుతూ ప్రయాణికులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎ÷-లాట్ ఫారం ఫీజు, కమిషన్ల పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటు-న్నాయని, ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు రాయితీలు ఇస్తున్నట్లు- మోసపూరిత ప్రకటనలు ఇస్తూ, మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనపడినా, భవిష్యత్తులో అటు- ప్రయాణికులను ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయన్నారు. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయన్నారు. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయమన్నారు. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగం అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా సంస్థల యాప్ లను నిషేధించాలని కోరారు. గతంలో ప్రకటించినట్లు- కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలన్నారు. రవాణా బడా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగు చట్టాలు రూపొందించాలని అన్నారు. ప్రయాణికులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆటో, టాక్సీ, బైక్ టాక్సీ తదితర బడా సంస్థల యాప్ ల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఎటు-వంటి రక్షణ లేదనీ, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనీ, వారి శ్రమను దోచుకుంటు-న్నాయని తెలిపారు. మరోవైపు ఈ సంస్థల యాప్ లో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయని, దీనితో యాప్ లలో ఉన్న కార్మికులు, లేని కార్మికులు, మరోవైపు ప్రయాణికులు అందరూ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ యాప్ ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కార్మికులకు, ప్రయాణికులకు అండగా నిలవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీ పెనాల్టీలు విధించడం అన్యాయమన్నారు. 100 రూపాయల ఫైన్ స్థానంలో వెయ్యి రూపాయలకు ఫైన్ పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్ళు ,ఇతర వాహనాలపై భారీ పెనాల్టీలు విధించటం అన్యాయమని దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం పెనాల్టీ ల పేరుతో కొట్లాది రూపాయలు వసూలు చేసి ఖజానా నింపుకుంటు-న్నదని నిప్పులు చెరిగారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా కంపెనీలకు వత్తాసు ఇస్తూ, ప్రోత్సాహాలిస్తున్నారనీ, వారితో ఒప్పందాలు చేసుకుంటు-న్నారని మరోసారి ఆరోపించారు. ఆటో కార్మికులందరికీ వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూ.. కాకుండా 15 వేలకు సంక్షేమం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పది నెలలు గడిచినా నోరు మెదపటం లేదని అడిగారు. సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయకపోగా పెనాల్టీలు, ఇతర రూపాల్లో కార్మికుల నుండే ప్రభుత్వం భారీగా వసూలు చేయటం గర్హనీయమన్నారు. తక్షణమే ఆటో కార్మికులందరికీ హామీ ఇచ్చిన విధంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 21 నెంబర్ జీవో రద్దు చేయాలనీ, పెనాల్టీలు ఆపాలని డిమాండ్ చేశారు.

## వైకాపా పాలనలో అగ్నిమాపక శాఖను నిర్వీర్యం

### భవనాలకు అగ్నిమాపక నిబంధనలు అమలుచేయాలి
### అలసత్వం వీడని ఉద్యోగులపై చర్యలు తప్పవు
### హెచ్చరించిన హోంమంత్రి అనిత

**విజయవాడ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

గత వైకాపా ప్రభుత్వం అగ్నిమాపక శాఖను నిర్వీర్యం చేసిందని ఏపీ హోం మంత్రి అనిత విమర్శించారు. గతంలో దీనిని పనికిరాని శాఖగా పరిగణించి పక్కన పెట్టినట్లు ఉన్నారని అన్నారు. ఈ క్రమంలో సినామా హాల్స్, మాల్స్ తదితర కట్టడాలకు అనుమతుల విషయంలో కఠినంగా ఉండాలని అన్నారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు చింతించకుండా ముందే నిబంధనలు అమలు చేయాలన్నారు. శాఖ పనితీరుపై ఆమె మంగళవారం సమీక్ష నిర్వహించారు. కొత్తగా 22 అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 122 అగ్నిమాపక వాహనాలను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. ప్రాణాలకు తెగించి పోరాడే అగ్నిమాపక సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు- తెలిపారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై ఏపీ హోం మంత్రి అనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఉన్నతాధికారులపైనా విమర్శలున్నాయని, పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలకు వెనకాడబోనని హెచ్చరించారు. అగ్నిమాపకశాఖపై హోం మంత్రి అనితకు గత కొంతకాలంగా వరుస ఫిర్యాదులు వస్తుండటంతో.. ఆమె సమీక్ష నిర్వహించారు. సిబ్బంది సంక్షేమ నిధులను ఓ ఉన్నతాధికారి దుర్వినియోగం చేసినట్లు- ఆరోపణలు వినిపిస్తున్నాయని, 15 నెలల వ్యవధిలో రూ.లక్షల్లో బిల్లులు డ్రా చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయని, దీనిపై ఏం సమాధానం చెబుతారని అధికారులను ఆమె నిలదీశారు. ఇంతకుముందే సమీక్ష నిర్వహించాలని భావించినా అధికారులు దాటవేస్తూ వచ్చారు. ఇవాళ సమీక్ష నిర్వహించిన హోం మంత్రి అధికారుల నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశర చేశారు. ఫైర్స్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## ఎపిలో ఎప్పుడూ లేని ప్రగతి పరుగులు

### తట్టుకోలేకే జగన్‌కు కడుపుమంతి: అనగాని

**అమరావతి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ చూడని ప్రగతి, సంక్షేమం ప్రస్తుతం కొనసాగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వీటిని చూసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడుపు మండుతోంది అన్నారు. ఇక, అబద్దాలు, డైవర్షన్ పాలిటిక్స్ ను అలవాటుగా మార్చుకున్న జగన్ రెడ్డి.. తన బురదను ఎదుటి వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు. సిగ్గు లేకుండా.. ఒక ఆడపిల్లను వేధించిన అధికారులను వెనకేసుకొస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, మా ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారు పీఎస్ఆర్ అయినా, పెద్దిరెడ్డి అయినా శిక్ష తప్పదని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. అయితే, రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని తాపించి వేలాది మంది ఆడ బిడ్డల తాళిబొట్లు- తెంచి తమదే మంచి విధానమని చెప్పుకోవడం ఆధునిక గోబెల్ జగన్ రెడ్డికే చెల్లింది అంటూ మంత్రి అనగాని పేర్కొన్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించడంపై గతంలో కోర్టులు అనేకసార్లు నీకు, నీ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిన సంగతి మరిచిపోయావా జగన్ రెడ్డి? అంటూ కృశ్చన్ చేశారు. అలాగే, తిరుమల గోశాల వ్యవహారంలో అబద్దాలు చెప్పి భంగపడ్డావు.. ఇంకా నీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు జగన్ రెడ్డి అని అనగాని సత్యప్రసాద్ విమర్శలు గుప్పించారు.

## విశాఖలో భూకేటాయింపుల కుంభకోణం

### వివరాలు వెల్లడించాలన్న మాజీమంత్ని అమర్‌నాథ్

**విశాఖపట్టణం,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

విశాఖలో భూ కేటాయింపులతీరుపై అనుమానాలు ఉన్నాయని, వాటి వివరాలను బయటపెట్టాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. ఈ కేటాయింపులు లోపభూయిష్టంగానే కాకుండా దోచిపెట్టేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షెల్ కంపెనీల సృష్టికర్త చంద్రబాబు అని ఆరోపించారు. షెల్ కంపెనీలకు ప్రభుత్వ భూములను కట్టబెడుతున్నారు.. ఉర్సా కంపెనీకి కార్యాలయం లేదు ఒక ఉద్యోగి లేడు.. ఫిబ్రవరి నెలలో కంపెనీ ఏర్పాటు- చేస్తే ఏప్రిల్ లో భూములు కేటాయించారు.. విశాఖలో విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు నామమాత్రపు ధరకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టేస్తోంది అని మండిపడ్డాడు. ఊరు పేరు లేని ఉర్సా సంస్థకు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమి కేటాయిస్తున్నారు.. ఈ కంపెనీకి భూ కేటాయింపులపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరుగుతుంది అని అమర్‌నాథ్ పేర్కొన్నారు. అయితే, ఎన్డీయే కూటమి ప్రభుత్వ భూ కేటాయింపులపై పెద్ద ఎత్తున అనుమానాలు ఉన్నాయని మాజీ మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. జాతీయ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారా లోకేష్ తక్కువ రేటుకు భూములు కేటాయించడం మా విధానమని చెప్పారు..ఈ పదినెలల్లో కేటాయించిన భూ కేటాయింపులపై అనేక అనుమానాలు ఉన్నాయి.. వాటన్నింటినీ బయట పెట్టాలి అని డిమాండ్ చేశారు. లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది అని గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ధర్మసాగర్ మండలం సుశ్మిత గార్డెన్స్ నందు రైతు వేదిక ప్రాంగణంలో భూ భారతి చట్టం - రైతుల చుట్టం (రికార్డు ఆఫ్ రైట్స్) భూమి హక్కుల రికార్డు చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ రైతులకు వివరించారు. రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ కి తెలియచేయగా, భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ తహసీల్దారు సదానందం, ఎంపిడిఓ అనిల్ కుమార్, రెవిన్యూ అధికారులు, అగ్రికల్చర్ అధికారి, ధర్మసాగర్ మండల రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు .

## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

### పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

## ధరణి భారంగా మారడంతోనే భూభారతి

### బూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ పట్టాలు
### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**భువనగరి,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమి పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు.

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

### మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది.. పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

## కమలాపురం కేసు కొట్టివేతకు పాడి పిటిషన్

### తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆత్మహత్య పేరుతో ఎన్నికల ప్రచారసభలో ఓటర్లను బెదిరించారని ప్రభుత్వ తరఫు న్యాయవాది అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సాక్షులుగా ఓటర్ల వాంగ్మూలాన్ని ఎందుకు నమోదు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

# దోమల వ్యాప్తి అరికట్టేందుకు నీటి నిల్వ వనరులను నిర్మూలించండి..





**మలేరియా డెంగ్యూ వ్యాధి నమోదు కాని జిల్లాగా తీర్చిదిద్దండి..**
**2030 నాటికి దేశ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యం..**
**శాఖల సమన్వయంతో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించండి..**
**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

**విజయవాడ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**

మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి దోమల వ్యాప్తిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేది శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ స్థాయిలో ప్రతి కుటుంబానికి దోమల వ్యాప్తి పై రూపొందించిన కర్ర పత్రాన్ని వైద్య ఆరోగ్య, సచివాలయ అధికారులు తప్పనిసరిగా అందించి అవగాహన కల్పించాలన్నారు. 2030 నాటికి దేశ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యానికి ముందే మలేరియా డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధులు దోమల ద్వారానే వ్యాప్తి జరుగుతుందని ముఖ్యంగా అర్బన్ ప్రాంతాలలో డెంగ్యూ, రూరల్ ప్రాంతాలలో మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. వీటి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నీటి నిల్వ వనరులను గుర్తించి నిర్మూలించాలన్నారు. ఇంటి పరిసరాలలోని పనికిరాని డబ్బాలు, తొట్లు, కూలర్లు, ట్రైర్లు, కొబ్బరిబొండాలలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలానికి ముందే పంచాయతీరాజ్, ఆర్అండ్బి, మున్సిపల్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మేజర్ ఇరిగేషన్ స్మాల్ నీటి నిల్వ వనరులను గుర్తించి వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు ఉదయం మైక్ ద్వారా దోమల వ్యాప్తి అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. డోర్ టూ డోర్ అవగాహన కర్ర పత్రంతో చైతన్యవంతులు చేయాలన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో నీటి నిల్వల వల్ల దోమల వ్యాప్తి ప్రభలతుందని ఇందుకు అవసరాల మేరకే నీటి నిల్వ ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని రైల్వే శాఖకు చెందిన స్థల పరిసరాలలోని వాంబేకాలనీలో నీటి నిల్వ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంల ఫ్రైడే డ్రైడేలో అన్ని శాఖలు పాల్గొన్ని ప్రత్యేక యాప్లో నమోదు చేయాలన్నారు. మలేరియా వ్యాధి రహిత దేశంగా శ్రీలంక గుర్తింపు పొందడానికి కారణం ఆ దేశంలో నమోదు అయిన మలేరియా కేసును ఫాలోఅప్ చేయడంతో పాటు వ్యాధి కారణాన్ని గుర్తించి నిర్మూలించే లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నారన్నారు. ఫ్రైడే డ్రైడే రోజు అధికారులు ప్రతి ఇంటి ముందు వాడకుండ ఉంచిన వాటర్ డ్రమ్స్, సిమ్మెంట్ కుండీలలో నీటి నిల్వలు, మొక్కల కుండీలు, సెప్టిక్ట్యాక్ వెంట్ పైపు పైన మూసి ఉంచేలా, దోమల మెష్డోర్స్ ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలనికి ముందే నీటి నిల్వ కారకాలను నిర్మూలించి దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా డెంగ్యూ వ్యాధి నమోదు కాని జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. యం. సుహాసిని, అదనపు డియంఅండ్హెచ్వో డా. ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి మోతిబాబు, డిపివో పి. లావణ్య కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డియంఎఫ్ విజయ కుమారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షులు డా. బి. హనుమయ్య, డిసిహెచ్ఎస్ డా. కె.వి.ఎస్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడిపై తీవ్ర దిగ్భ్రాంతి

**తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి ముర్ము**
**ఇది హేయమైన చర్య అన్న మంత్రులు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్) :**


జమ్మూకశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని అత్యంత హేయమైన ఘటనగా పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోస్ట్ చేశారు. పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడిన ఆయన.. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అత్యంత హేయమైన ఈ చర్య వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని.. వారిని వదిలిపెట్టబోమన్నారు. ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం దృఢమైనదన్న ప్రధాని.. అది మరింతగా బలపడుతుందని స్పష్టంచేశారు. పహల్గామ్లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉగ్రమూకల పాశవిక ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బాధిత కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. జమ్మూకశ్మీర్లో ఉగ్రకాల్పుల్లో పదుల సంఖ్యలో పర్యాటకులు మృతిచెందిన ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను ఖండించారు. ఇలాంటి దొంగదెబ్బలతో భారతీయుల ఆత్మ స్థయిర్యాన్ని దెబ్బతీయలేరన్నారు. ఉగ్రవాద మూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ.. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడి ఘటనపై కేంద్ర పర్యటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని పిరికిపంద చర్యగా పేర్కొన్న ఆయన.. ఈ కిరాతక దాడికి పాల్పడిన వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి ఘటన పట్ల కలతచెందినట్లు కేంద్రమంత్రి కిషన్రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జాతి మొత్తం ఏకతాటిపై ఉంటు-ంది. అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అన్నారు.

# కాశ్మీర్లో పెట్రేగిన ముష్కరులు

**కాల్పుల్లో 27 మంది పర్యాటకలు మృతి**
**మరో 20 మంది పరిస్థితి విషమం**

**శ్రీనగర్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణచేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.



# భారత్తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

**ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి**
**రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి**



**జయపుర,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

భారత్తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపుర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్మ్యాప్గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమ ఉత్పత్తులపై 52 శాతంసుంకం విధిస్తున్నందున, తాము 26శాతం సుంకం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు- వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు తగిన సమయం లభిస్తుందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. అనుకున్నట్టుగానే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. వాన్స్ రాకతో ఇరు దేశాల మధ్య ఉన్న పొరపొచ్చాలు తొలగిపోనున్నాయని భావిస్తున్నారు.

# కాశ్మీర్లో మరోమారు పెట్రేగిన ఉగ్రవాదులు

**పర్యాటకులపై కాల్పులు: ముగ్గురు మృతి**

**శ్రీనగర్,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులు మరోమారు పెట్రేగి పోయారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు మృతి చెందగా, 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం అనంత్నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది. ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు- తెలిసింది. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారని ఓ బాధిత మహిళ ఫోన్లో తెలియజేసింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ.. ఆసుపత్రికి తరలించాలని వేడుకున్నారు. బైసరన్లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలను అక్కడకు తరలించినట్లు- స్థానిక పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పహల్గాం ఆసుపత్రిలో 9 మంది బాధితులు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. 38 రోజుల పాటు- కొనసాగే అమర్నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది.

# తల్లి లేకున్నా తండ్రి ప్రోత్సాహం

**ఐఎఎస్ రెండో ర్యాంకర్ హర్షిత**

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(జై భీమ్ న్యూస్):**

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో గుజరాత్కు చెందిన హర్షిత గోయల్ రెండో ర్యాంకుతో సత్తా చాటారు. సివిల్స్లో ఇంత అద్భుత విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తన కుటుంబం నుంచి తానే మొదటి సివిల్ సర్వెంట్ కాబోతున్నానన్నారు. సివిల్స్ లక్ష్యం వైపు ప్రయాణంలో తన కుటుంబం నుంచి ఎంతో మద్దతు లభించిందని ఆమె తెలిపారు. తల్లి లేకపోయినా.. తన తండ్రి అన్ని విధాలుగా ఎంతగానో ప్రోత్సహించారని ఈ సందర్భంగా హర్షిత గుర్తు చేసుకున్నారు. తన స్నేహితులూ సపోర్టు చేశారన్నారు. ప్రజల జీవితాల్లో, మరీ ముఖ్యంగా మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఐఏఎస్ కావాలనుకుంటు-న్నట్లు- ఆమె వెల్లడించారు. మరోవైపు, సివిల్స్లో తమ కుమార్తె శక్తి దూబే ప్రథమ ర్యాంకు సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లి ప్రేమ దూబే మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సుల వల్లే తన కుమార్తె ఇంత గొప్ప విజయం సాధించిందన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిందని తెలిపారు. ప్రస్తుతం శక్తి దూబే దిల్లీలో ఉందని.. బుధవారం ఇంటికి వస్తుందని ఆమె తెలిపారు. తన కుమార్తె విజయంలో తాను పోషించిన పాత్ర కేవలం అవసరమైన వాటిని అందుబాటు-లో ఉంచడం ఒక్కటేనని శక్తి దూబే తండ్రి దేవేంద్ర కుమార్ దూబే అన్నారు. భగవంతుడి ఆశీస్సులు, కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ ఫలితాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నట్లు- చెప్పారు. తాను పోలీస్ శాఖలో పనిచేస్తుండటంతో ఎక్కువగా బయటే ఉంటానని.. కుమార్తె విజయంలో తన భార్య పాత్రే ఎక్కువంటూ చెప్పుకొచ్చారు.

# సందర్భ శుద్ధి లేని కమల్ వ్యాఖ్యలు

ఎంత పెద్ద నటీనటులు అయినా సరే మాట్లాడే ముందు కాస్త ముందు వెనక చూసుకోవాలి లేదంటే అనూహ్యంగా వివాదాల బారిన పడటం తప్పదు. తాజాగా తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ ఇలాగే త్రిషతో మాట్లాడి ఇప్పుడు ఇబ్బందుల పాలయ్యాడు. అసలు విషయం ఏమిటంటే మణిరత్నం డైరెక్ట్ చేసిన 'తగ్ లైఫ్' సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాలో కమల్ హాసన్, త్రిషతో పాటు- శింబూ కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. సినిమా జూన్‌లోనే రిలీజ్‌కి రెడీ అవుతూ ఉండడంతో ఇప్పటికే ఒక సాంగ్ లాంచ్ చేశారు. తమిళంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరు త్రిష ఫేవరెట్ ఫుడ్ గురించి అడిగారు. దానికి ఆమె బాయిల్డ్ బనానా అని చెబుతూ.. దానిని తమిళంలో ఏదో అంటారు, అది నోరు తిరగడం లేదంటూ చెప్పకొచ్చింది. దానికి వెంటనే కమల్ హాసన్ కల్పించుకొని, పేరెంటో తెలియదు కానీ నోట్లో పెట్టుకోవడం మాత్రం ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. అంతేకాకుండా వెంటనే చేత్తో ఆమె తొడ మీద చరిచాడు. ఆ వీడియో చూస్తే మాత్రం కమల్ హాసన్ డబుల్ మీనింగ్‌తోనే మాట్లాడాడేమో అనే ఫీలింగ్ కలుగుతుంది. ఆయనకు అలాంటి ఉద్దేశం లేకపోయినా, త్రిష వంక చూస్తూ ఆ మాటలు మాట్లాడడం, వెంటనే తొడ మీద చరచడం వంటివి దాన్ని తప్ప దోవ పట్టిస్తున్నాయని చెప్పాలి.



## ఆస్కార్ నిబంధనల్లో మార్పులు ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు



సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటుచేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ పక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది. చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.

## ఎన్టీఆర్, ప్రశాంత్ నీత్ మూవీ

**డైరెక్టర్‌గా బాగానే డిమాండ్ చేస్తున్న నీల్**

దేవర' లాంటి ఒక బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓసినిమా తెరకెక్కుతన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఇక ఎన్టీఆర్ లేకుండానే ప్రశాంత్ నీల్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. ఇప్పుడు తదుపరి షెడ్యూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మంగళూరులో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. సినిమాకు అత్యంత కీలకమైన ఈ షెడ్యూల్‌లో ఒక యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేయబోతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ సినిమాకు ఎన్టీఆర్‌తో పాటు- ప్రశాంత్ నీల్ కూడా భారీ ఎత్తున రెమ్యూనరేషన్ అందుకోబోతున్నారు. హోంబాలే బ్యానర్ నుంచి బయటకు వచ్చి ప్రశాంత్ నీల్ చేస్తున్న మొదటి సినిమా కావడంతో కాస్త గట్టిగానే రెమ్యూనరేషన్ డిమాండ్ చేశాడని టాక్. దానికి మైత్రి మూవీ మేకర్స్ కూడా ఒప్పుకుంది. ఒక పక్క మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుండగా, హీరో తరఫున ఎన్టీఆర్ ఆర్ట్స్ కూడా సహ-నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో ఒక టాప్ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ అయిన టీసిరీస్ కూడా ఈ ప్రాజెక్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు, ఈ సినిమాలో టీసిరీస్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు గానూ, నాన్-థియేట్రికల్ రైట్స్ దక్కించుకోబోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టుల నుంచి మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు- టీసిరీస్ కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ- ఇచ్చినట్లు- తెలుస్తోంది.



## ప్రభాస్‌కు తల్లి కావాలనుంది

**అలనాటినటి జరీనావాహబ్ కోరిక**

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్ జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ- వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటు-లతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది. జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరి-కై-న ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం మే నెలలో విడుదల కానుంది.



## మోహన్‌లాల్ తుడరుమ్.. తెలుగు ట్రైలర్ విడుదల

**ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో విజయం అందుకున్న మలయాళ స్టార్ మోహన్ లాల్**




మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్' ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం మలయాళంతో పాటు- తెలుగులో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. క్రైమ్ కామెడీగా ఈ చిత్రం రాబోతుంది.

## రావుబహద్దూర్‌గా వస్తోన్న సత్యదేవ్



యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.